ఈనాడు
తూర్పుగోదావరి
సోమవారం 20 ఆగస్టు 2018 •• 16 పేజీలు

## జేఎన్‌టీయూ ఆవిర్భావ వేడుకలు వాయిదా

ఈనాడు, కాకినాడ: జేఎన్‌టీయూ, కాకినాడ ఆవిర్భావ వేడుకలను వాయిదా వేస్తున్నట్లు వర్సిటీ వర్గాలు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపాయి. వర్సిటీ పదో ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం నిర్వహించాల్సి ఉంది. మాజీ ప్రధాని వాజ్‌పేయీ మృతి నేపథ్యంలో సంతాప దినాలు పాటిస్తున్నందున కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు రిజిస్ట్రార్ వి.వి.సుబ్బారావు ఓ ప్రకటనలో తెలిపారు. వేడుకలు మళ్లీ ఎప్పుడు నిర్వహించేది తేదీ నిర్ణయించి వెల్లడిస్తామన్నారు.